01ATP05F_01ATP05F.qxd 05-10-2023 PM 11:02 Page 1



అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 06 అక్టోబర్ 2023 పేజీలు : 04

# జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి



మందుల స్టాల్స్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్



కంటి పరీక్షలను పరిక్షల తీరును పరిశీలిస్తున్న దృశ్యం

**శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 05, ప్రభాతవార్త ప్రతినిధి:**
జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు కోరారు. గురువారం పుట్టపర్తి మండల పరిధిలోని నిడుమామిడి గ్రామంలోని ఎంపిపి స్కూల్ నందు జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్నికలెక్టర్ వైద్యాధికారులతోకలసి పరిశీలించారు.

కలెక్టర్ దగ్గరుండు ప్రజలకుఅందిస్తున్న వైద్యసేవలు, వృద్ధులకు కంటి పరీక్షలు ఎలా నిర్వహిస్తున్నారు. ఉచితం మందుల పంపిణీ, హెల్ప్ డెస్క్, ఓపి రిజిస్ట్రేషన్, స్పాట్ రిజిస్ట్రేషన్, ఐటి రూమ్, వైద్యుల కేటాయింపు, ల్యాబ్, వైఎష ఆర్ ఆరోగ్య శ్రీ సహాయ కేంద్రం, వైద్యుల గదులు మందులిచ్చే కౌంటర్లు, న్యూట్రిషనల్ ఆల్,కంటి పరీక్షా కేంద్రాలను పరిశీలించి రోగులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాల్డఉతూ,చిన్నారుల్లో రక్తహీనత నివారణకు వైద్యులు చెప్పిన సూచనలు పాటించాలని, ఇందు కోసం మహిళా శిశుసంక్షేమ, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టోకెన్ల జారీకి నూతన మ్యాడ్యుల్ ఇవ్వడం జరిగిందని, ఆ మేరకు టోకెన్లు జారీ చేయాలని స్పష్టం చేశారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజల వివరాలను తెలుసుకోవడానికి ఇంటింటి సర్వేని నిర్వహించడం జరిగిందని, నేరుగా, శిబిరానికి వచ్చిన వారికి కూడా టోకెన్లు జారీ చేసి ఆరోగ్య డేటా ఎంట్రీ పూర్తి చేయ్యలన్నారు. ఇంటి వద్దే ఏడు రకాల పరీక్షలను నిర్వహించి, హెల్త్ ప్రొఫైల్‌లో వారి వివరాలను నమోదుచేసి అవసరమైన వారికి కేస్ షీట్లను రూపొందించినట్లు తెలిపారు.

కంటిపరీక్షలను కూడా నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కళ్ళద్దాలను కూడా అందజేస్తామన్నారు. గురువారం జరిగిన వైద్యశిబిరంలో 552 మందికి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. 600 మందికి టోకెన్లు అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ భాగ్యరేఖ, జిల్లా వైద్యశాఖ అధికారి ఎస్.వి.కృష్ణారెడ్డి, తహశీల్దార్ నవీన్‌కుమార్, ఎంపిడిఓ మురళీ కృష్ణారెడ్డి, ప్రత్యేక డాక్టర్లు జోత్స్న, షారూఖ్, ఇతర వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ఎఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర అభివృద్ధి కావాలంటే జగన్ వైరస్ పోవాలి

**- పెరుమాళ్ల జీవానందరెడ్డి - పదవ రోజు రిలేదీక్షలో గుమ్మడికాయలతో నిరసన**



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పెరుమాళ్ల జీవానందరెడ్డి



ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 5 ప్రభాతవార్త బ్యూరో**
ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కావాలంటే జగన్ వైరస్ పోవాలని గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, పిజెఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌పై పెరుమాళ్ల జీవానందరెడ్డి అనంతపురం తపోవనం ఆయన కార్యాలయంలో నిర్వహించిన రిలే దీక్షలు 10వ రోజుకు చేరుకున్నాయి. గుంతకల్లు నియోజకవర్గం ప్రజలు ఈ రిలే దీక్షకు సంఘీభావం తెలిపారు. నెత్తిమీద గుమ్మడికాయలు పెట్టుకుని వినూత్నంగా నిరసన తెలుపుతూ జగన్ వైరస్ పోవాలి, ఆంధ్ర అభివృద్ధి కావాలి, సైకో పోవాలి, సైకిల్ రావాలని అని నినాదాలు చేశారు. అనంతరం పెరుమాళ్ల జీవానందరెడ్డి మాట్లాడుతూ జగన్ వైరస్ వల్ల ప్రతి ఒక్కరూ ఇబ్బంది పడుతున్నారన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని రైతుల పార్టీ అని చెప్పుకుంటున్న యువజన శ్రామిక రైతు పార్టీ అంటూ రైతులకు ఇంత వరకు గిట్టుబాటు ధర కల్పించలేదన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులతో రైతులు మోసపోతున్నారన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని వున్న పరిశ్రమలు పారద్రోలుతున్నారన్నారు. నిత్యవసరసరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. విద్యుత్ బిల్లులు ప్రజలపై భారం మోపుతున్నారన్నారు. మద్యపాన నిషేదం చేస్తామని కల్తీ మద్యం విక్రయించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారన్నారు. ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా, భూ దంతాలు ఈ నాలుగున్నర సంవత్సరాల్లో ఎక్కువయ్యాయన్నారు. వైసిపి వైఫల్యాలు ఎండగడుతున్న ప్రతిపక్ష నేతలపై కక్షసాధింపులో భాగంగా తప్పుడు కేసులు పెడుతున్నారని ఎన్ని కేసులు పెట్టినా పసుపుదళం అదరం బెదరమన్నారు. చంద్రబాబు ఆధ్వర్యంలో టిడ్కో గృహాలను పేదలకు ఏర్పాటు చేస్తే వైసిపి ప్రభుత్వం ఇంత వరకు పేదలకు ఆ గృహాలు మంజూరు చేయలేదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ల కృష్ణారెడ్డి, రామాంజినేయులు, భీమరాజుసంఘం అధ్యక్షులు మల్లికార్జున, ప్రభాకర్, హనుమయ్య, ఈశ్వరు, నాగిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, పాలాక్షి, రామలింగారెడ్డి, హనుమంతరెడ్డి, సమరసింహారెడ్డి, సెంచు రమేష్‌యాదవ్, హారీష్‌రెడ్డి, నరసింహా, వినయ్, హరీష్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ ఎంపీపీని

# మారుస్తారా..లేక కొనసాగిస్తారా..?!

**- సెప్టెంబర్ 23తోనే ముగిసిన రెండేళ్ళ ఒప్పంద గడువు**
**- రెండో వైస్ ఎంపీపీ ఛాన్స్ ఎవరికి దక్కనుందో?**
**- పార్టీ అధిష్టానం నిర్ణయంపై కొనసాగుతున్న ఉత్కంఠ**



చందా చంద్రమ్మ (ఎంపీపీ)



యం.నరసింహులు (వైస్ ఎంపీపీ-2)

**ఉరవకొండ, అక్టోబర్ 5 ప్రభాతవార్త**
ఉరవకొండ ఎంపీపీ చందా చంద్రమ్మను మారుస్తారా లేక అలాగే మరో మూడేళ్ళు కొనసాగిస్తారా అన్న చర్చ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉత్కం ఠతను రేకెత్తిస్తోంది. రెండేళ్ల క్రితం ఎంపీపీ పదవి కట్టబెట్టే సమయంలోనే ఆ పదవికి తీవ్ర పోటీ ఏర్పడగా చివరికి బీసీ చేనేత సామాజిక వర్గానికి చెందిన ఉరవ కొండ-1 ఎంపీటీసీ చందా చంద్రమ్మ, బోయ సామాజిక వర్గా నికి చెందిన బూదగవి ఎంపీటీసీ యం. నర సింహులు బరిలో నిలిచా రు. అయితే పార్టీ అది ష్టానం మాత్రం 2వ సారి ఎంపీటీసీగా గెలుపొం ద డం తోపాటు గత పరిషత్ ఎన్నికల్లో ఒక ఎంపీటీసీ పార్టీ పిరాయింపు కార ణంగా ఎంపీపీ పీఠాన్ని కోల్పో వాల్సి వచ్చిందన్న విషయాన్ని పరిగణి లోకి తీసు కొని చందా చంద్రమ మ్మ వైపే మొగ్గుచూపి ఆమెకు తొలుత రెండేళ్ళు ఆపై యం.నరసింహులుకు మూడేళ్ళు పదవి కట్టబెట్టేలా రాతమూలకంగా ఒప్ప ందం (అగ్రి మెంటు) కుదిర్చింది. ఆ ఒప్పందం ప్రకారం సెప్టెంబర్ 23వ తేదీ నాటికే చందా చంద్రమ్మ రెండేళ్ళ పదవీ కాలం ముగియడంతో గత పక్షం రోజులుగా ఎంపీపీ మార్పుపై సర్వత్రా చర్చ కొనసాగుతోంది. ఎంపీపీ పదవిని ఆశిస్తున్న యం.నరసింహులు పార్టీ అదిష్టానం చందా చంద్రమ్మతో ఎప్పుడు రాజీనామా చేయించి తనకు ఆ పదవి కట్టబెడుతుందోనని ఎదు రు చూస్తున్నారు. ఆయన తన మద్దతుదారులతో కలిసి ఇదివరకే పలుమార్లు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డితోపాటు ఆయన తన యుడు వైసీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డితో సమా వేశమై ఈ విషయాన్ని ప్రస్తావించగా నాడు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నా మని వారు భరోసా ఇచ్చినట్లు పార్టీ వర్గాల సమాచారం. అయితే ఎం పీపీ చందా చంద్రమ్మతో రాజీనామా చేయించి ఎప్పుడు తనను ఆ సీట్లో కూర్చో బెడతారో స్పష్టత కరువవ్వడంతో యం.నరసింహులు లోలోన ఆందోళనకు గురవు తు న్నట్లు తెలుస్తోంది. అయితే ఎంపీపీ చందా చంద్రమ్మ మాత్రం తనను అది ష్టానం ఆదేశిస్తే ఏ క్షణమైనా రాజీనామా చేయడానికి తాను సిద్ధంగా ఉన్నాన ని తన అనుకూలురు వద్ద చెబుతున్నట్లు సమాచారం. ఆమె బయటకు ఇలా చె బుతున్నా తన పదవి ను కాపాడు కోవడానికి గాను లోలో పలే ప్రయత్నా లు చేస్తోందన్న వాదన లేకపోలేదు. మరో ఐదా రు నెలల్లో సార్వత్రిక ఎ న్నికలు జరుగనున్ననే పథ్యంలో కుల సమీకరణాల్లో ఎక్కడా ఎలాంటి చి న్న పొరపాటు జరుగకు ండా పకడ్బందీగా వ్యవహరించాలని పార్టీ అదిష్టానం ఆచితూచి అడుగు వేస్తు న్నట్లు తెలుస్తోంది. ఎంపీపీను మార్చిన వెంటనే పట్టణంలోనే బలమైన చేనేత వర్గం నుండి వ్యతిరేకత రాకుండా చందా చంద్రమ్మకు ఇటీ వలే ఉరవకొ ండ మంజూరైన చేనేత క్లస్టర్ ఛైర్మెన్ పదవిని కట్టబెట్టాలని నిర్ణయానికి వచ్చి నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. లేకుంటే ఎన్నికల్లో పార్టీకు చేనేత వర్గం ఓట్లు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడవచ్చని అదిష్టానం ఆలోచిస్తోందని స మాచారం. నాటి ఒప్పందం మేరకు ఎంపీపీను మార్చితే ఖాళీ అయ్యే వైస్ ఎంపీపీ-2 పదవిను ఎవరికి ఇస్తుందన్న చర్చ కొనసాగుతోంది. అయితే పార్టీ లో సీనియర్ నాయకుడైన ఉరవకొండ-10 ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్‌గౌడ్‌కు వైస్ ఎంపీపీ-2 పదవి కట్టబెట్టే అవకాశం అధికంగా కనిపిస్తోంది. అయితే ఆయన్ను ఇటీవలి పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడిగా నియమించి ఉండటంతో మ రొకరికి ఆ అవకాశం కల్పించాలని అదిష్టానం ఆలోచిస్తే మహి ళలకు పదవి కట్టబెట్టే అవకాశాలు లేకపోలేదని తెలుస్తోంది. ఏది ఏమైనా మరో వారం పది రోజుల్లో ఎంపీపీ మార్పు, వైస్ ఎంపీపీ-2 పదవి కట్టబెట్టే విషయంలో స్పష్టత రానుంది.

# ఏపికి జగనే ఎందుకు కావాలంటే

**- వివరించిన నాయకులు**



ప్రసంగిస్తున్న సీనియర్ నేత కొండూరు వేణు

**హిందూపురం, అక్టోబర్ 5 ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్‌కు మరోసారి ముఖ్యమంత్రిగా జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంపై హిందూపురం రూరల్ మండల సమావేశం గురువారం సాయంత్రం ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిఎన్ దీపిక, సీనియర్ నేత కొండూరు వేణుగోపాలరెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కొండూరు వేణు మాట్లాడుతూ ప్రజలకు నవరత్నాల పేరుతో అమలు చేస్తున్న మహోన్నత పథకాలు ఇకముందు కూడా లభించాలంటే జగనే కావాలి అన్నారు. అమ్మఒడి, జగనన్న ఆరోగ్య సురక్ష, వాహనమిత్ర, ఇంటింటికి వాలంటీర్ల సేవలు ఇలా చెబుతూ వెళితే దేశంలో ఏ రాష్ట్రంలో లేని బృహత్ పథకాలను జగనన్న అందిస్తున్నారని అందుకే ఏపికి జగనే కావాలని ప్రజలకు వివరించాలని కోరారు. హిందూపురం వైసిపి టికెట్ దీపికకే వస్తుందని భావిస్తున్నామన్నారు. ఎమ్మెల్యేగా గెలిపించేందుకు తన పూర్తి సహకారాలు అందిస్తానన్నారు. సమావేశంలో ఇన్‌చార్జ్ దీపిక మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజల వద్దకే అందించేలా జగనన్న ప్రభుత్వం సేవలు అందిస్తోందని వివరించారు. రానున్న ఎన్నికల్లో హిందూపురం నుండి పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని మరోమారు సిఎంగా జగనే ఎందుకు కావాలి అన్న అంశాలను గృహసారథులు, వాలంటీర్లు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గని, రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, హిందూపురం పట్టణ, మండలాల పార్టీ కన్వీనర్లు సిపిసి సాదిక్, సంతేబిదనూర్ రాము, మాజీ కన్వీనర్ శ్రీరామరెడ్డి, బసిరెడ్డి, సర్పంచు ఉపేంద్రరెడ్డి, నాయకులు ధనుంజయరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, పంచాయతీ సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు పాల్గొన్నారు.



హాజరైన గృహ సారథులు

# వచ్చే ఎన్నికల్లో సైకో జగన్ ఇంటికే

**- వైసిపి ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు - పార్టీకి వెన్నెముక వెనుకబడిన వర్గాలు**
**- రిలే నిరాహార దీక్షలో కందికుంట వెంకటప్రసాద్**



నిరసన దీక్షలో కందికుంటతో పాలఏకరి సంఘం నాయకులు



మాట్లాడుతున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట

**కదిరి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**
ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ప్రతిపక్షాలను టార్గెట్ చేసి కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి జగన్‌ను వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారని కదిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఆరోపించారు. బాబు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ ఆయనకు మద్దతుగా మేము సైతం కార్యక్రమంలో భాగంగా గురు వారం 26వ రోజు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద టిడిపి శ్రేణులతో కలిసి నిరాహార దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో పాలఏకరి సంఘం నాయకులు స్వచ్ఛందంగా ముందుకు ర్యాలిగా వచ్చి రిలే నిరాహారదీక్షలో కూర్చుకున్నారు. ఈ సందర్భంగా కందికుంట వెంక టప్రసాద్ మాట్లాడుతూ ఒక్కచాన్స్ ఇవ్వండని ప్రజలను ప్రాదే యపడి అధికారంలోకి వచ్చిన సైకో జగన్ అన్ని వర్గాలను నిట్టనిలువుగా ముంచేశారని విమర్శిం చారు. జగన్‌కు భవిష్యత్తు లేదని ఆయన చేస్తున్న మోసాలన్నింటిని ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. టిడిపి కి వెనుకబడిన వర్గాలు పూర్తిస్థాయిలో అందు బాటులో ఉంటారన్నారు. రెడ్డిసామాజిక వర్గం పెద్ద ఎత్తున తరలివచ్చి సంఘీ ౹బావం తెలుపుతున్నారన్నారు. వారిలో కూడా వైకాపా ప్రభుత్వం అవలం బిస్తున్న వ్యతిరేక విధానాల పట్ల ప్రశ్నిస్తున్నారన్నారు. జగన్ అవసరాలకు ఏమైనా చేస్తారని, ఆర్థికంగా సంపాదించడానికి ఎవరినైనా మోసంచేస్తాడని విమర్శించారు. టిడిపి పార్టీ మనదని పార్టీకి వెన్నెముక వెనుకబడిన వర్గాలు అని అగ్రవర్ణాల్లో కూడా పెద్దఎత్తున మార్పు వచ్చిందని వచ్చే ఎన్నికల్లో ప్రజలే జగన్‌కు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. అన్ని వర్గాలు మాకు సహకరించాలని మాకు సహకరించాలని మాతో పాటు నడ వాలని పూర్తిస్థాయిలో అండగా ఉంటామన్నారు. బాబు అక్రమ అరెస్ట్‌కు వాస్తవాలు తెలియచేయడానికి ఒక వేదిక ఏర్పాటు చేసుకుని నిరసన కార్యక్రమాలు నిర్వహి స్తున్నావ న్నారు. రానున్న ఎన్నికల్లో లబ్ధి పొంది ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి ఖూనీ చేయాలన్న ఉద్దేశ్యంతో బాబుపై అక్రమ కేసులు బనాయించి జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. వైకాపా ప్రభుత్వంపై ప్రజానికం వ్యతిరేకంగా ఓటు వేసి చిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్పీకుంట మండల కన్వీనర్ చంద్రశేఖర్‌నాయుడు, తెలు గుయువత నాయకులు చిన్ననాయుడు, మాజీ జడ్పిటిసి అంజినప్ప నాయు డు, మాజీ కన్వీనర్ శంకర్‌నాయుడు, సోములగొంది సర్పంచ్ శివప్ప నాయు డు, శ్రీరాములునాయుడు కార్యకర్తలు నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలుసుకున్న ఎంపిలు

**అనంతపురం, అక్టోబర్ 05, ప్రభాతవార్త బ్యూరో:**
న్యూఢిల్లీ పర్యట నకు వెళ్ళిన రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డిని ఉమ్మడి అనంతపురం జిల్లా ఎంపిలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్‌లు మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఇతర ఎంపిలతో కలిసి వారు కలుసు కొని రాజకీయ పరిస్థి తులపై చర్చించినట్లు తెలుస్తున్నది.



ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న ఎంపిలు

# ఎఆర్ సిబ్బంది సమస్యలపై ప్రత్యేక దృష్టి

**- ఎస్.పి. ఎస్.వి.మాధవ రెడ్డి**



ఎఆర్ అధికారులతో సమీక్షిస్తున్న ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

**పుట్టపర్తి, అక్టోబర్ 05, ప్రభాతవార్త**
ఎఆర్ పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి తెలియజేశారు. ఈ మేరకు గురువారం విధులు చేయించుకోవడమేకాదు, వారి సంక్షేమం కూడా ఎంతో ముఖ్యమని భావించి ఎస్‌పి ఛాంబర్ నందు ఎఆర్ పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విధుల్లో, వ్యక్తిగతం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను ఆరా తీసి జిల్లాలో అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు డిపిఓలో ఉన్న ఫోర్స్ వివరాలు, వాహనాల కంటీషన్‌ను ఈ సమీక్షా సమావేశంలో చరి ంచచారు. ఈ సందర్భంగా ఎఆర్ అధికారులు వివిధ సమస్యలను ఎస్పి దృష్టికి తీసుకువచ్చారు. వారి వివరాలు, విజ్ఞప్తులు ఆలకించిన ఎస్పి నిబంధనలను అనుసరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఎఆర్ డిఎస్పి జడ్.విజయ్‌కుమార్, ఆర్‌ఐలు రాజశేఖర్ రెడ్డి, నారాయణ, ఆర్‌ఎస్‌ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం



మాట్లాడుతున్న దీపికా

**హిందూపురం, అక్టోబర్ 5 ప్రభాతవార్త**
ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందాలన్న ఉద్దేశ్యంతో సిఎం జగన్‌మో హన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి శ్రీకారం చుట్టారని ఇది పేద ప్రజలకు ఒక వరంలాంటిదని హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికావేణు అన్నారు. గురువారం హిందూపురం రూరల్ పరిధిలోని తూముకుంటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలకు, ప్రజలకు వున్న అనారోగ్య సమస్యలు అంటువ్యాధులు ఆరోగ్యశ్రీ క ంటి వెలుగు పథకం తదితర వ్యాధులపై జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమంలో అవగాహన కల్పించడం జరుగుతుందని అంతేకాకుండా పిల్లల్లో అనారోగ్య సమస్యలు సాధారణ ఆరోగ్య సమస్యలు వున్న వారికి మందులు సలహాలు ఇచ్చి వ్యాధి నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆరో గ్యానికి పెద్దపీట వేస్తూ ఇప్పటికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ఎన్నో మార్పులు తీసుకరావడం జరిగిం దన్నారు. ప్రజారో గ్యానికి పెద్దపీట వేయాలన్న ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు ప్రతి ఒక్కరు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగా హన కల్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్ర మంలో వైసిపి రా ష్ట్ర సహా యక కార్యదర్శి కొటిపి హను మంతరెడ్డి, వైసిపి మ ండల కన్వీనర్ రాము, సర్పంచు రత్నమ్మ, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు మెప్పుకోసమే పరిటాల సునీత డ్రామాలు

## - 8న ధర్మసంకల్ప సభను జయప్రదం చేయండి - ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

అనంతపురం, అక్టోబర్ 05, ప్రభాతవార్త బ్యూరో:
వివిధ కేసులపై అరెస్ట్ అయిన దివంగత టిడిపి నేత పరిటాల రవి జైలులో ఉన్నప్పుడు మాజీమంత్రి పరిటాల సునీత ఎప్పుడూ ధర్నాలు చేయలేదని, తనపై అక్రమంగా కేసులు బనాయించారని ఎప్పుడూ ధర్నాలుచేయలేదని, అలాంటిది ప్రజా ధనాన్ని దోచుకున్న చంద్రబాబును అరెస్ట్ చేస్తే ధర్నాలుచేసి వెంటనే విడుదల చేయాలని పరిటాల సునీత అడగడం విడ్డూరంగా ఉందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వ్యాఖ్యానిం చారు. గురువారం రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల ఎందుకు ఆంధ్రకు జగనే కావాలని కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ, కేవలం చంద్రబాబు మెప్పు కోసమే పరిటాల సునీత డ్రామాలు ఆడుతోందని, ఇప్ప టికైనా వాస్తవంలోకి వచ్చి చంద్రబాబు ప్రజలకు చేసిన మేలు చెప్పుకో వాలని,లేదా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన తప్పేదో చెప్పాలన్నారు. 25 యేళ్ళపాటు ప్రజలను నమ్మించి గొంతుకోశారని, తప్పు చేశాడు కాబట్టే జైలుకెళ్ళాడన్నారు. గత ప్రభుత్వంలో ప్రకాష్ రెడ్డి అనే వాడిని 5 యేళ్ళపాటు రామగిరిలోకి అడుగు పెట్టనివ్వలేదని, కుంటిమద్ది నుండి అలాగే వెనక్కు పంపించారన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి వర్షాలు మొదలయ్యాయని, అయితే మహానుభావుడు లోకేష్ పాదయాత్ర చేపట్టినప్పటి నుండి వర్షం రాకుండా ఆగిపోయిందని, తిరిగి చంద్రబాబును


మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి


హాజరైన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

జైలుకు పంపించినతరువాతే వర్షాలు మొదలయ్యాయని ఎద్దేవా చేశారు. గత 25 యేళ్ళుగా లేని విధంగా శాంతిభద్రతలు చాలా ప్రశాంతంగా ఉన్నాయని, చాలా గ్రామాల్లో మహిళలు భయ ంభయంగా గడిపి రోజులు చాలా ఉన్నాయన్నారు. భర్తబయటకు వెళితే భార్య భయపడే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. **ధర్మసంకల్ప సభను జయప్రదం చేయండి :** ఈ నెల 8వ తేదిన నిర్వహించే ధర్మ సంకల్ప సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. చంద్రబాబు హయాంలో జరిగిన దోపిడి, న్యాయవ్యవస్థలో ఆధ్వర్యంలో జరగుతున్న పరిణామాలు గమనించాలని, ప్రజలతీర్పు కోసం ఈ నెల 8న అనంత పురంలో ధర్మసంకల్ప సభ పేరుతో భారీ ర్యాలీ చేపడుతు న్నామన్నారు. ఈ ర్యాలీకి పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

# జీ తెలుగులో తెలుగు మీడియం ఐ స్కూల్ అక్టోబర్ 8న సీరియల్ జాబిల్లి కోసం ఆకాశమల్లే - అక్టోబర్ 9న ప్రారంభం

అనంతపురం, అక్టోబర్ 5 ప్రభాతవార్త బ్యూరో
జీ తెలుగులో ఇది వరకెన్నడూ లేని విధంగా సరికొత్త కాన్సెప్ట్ టెలివిజన్ రంగంలో విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టబోతోంది. తెలుగుభాష, సంస్కృతి సంప్రదాయాలను బోదిస్తూనే కడుపుబ్బా నవ్వించేందుకు తెలుగు మీడియం ఐ స్కూల్ అనే విభిన్నమైన నాన్ ఫిక్షన్ షోతో మీ ముందుకు రాబోతోంది. అంతేకాదు, పుట్టకతోనే కష్టాల పాలైన ఓ యువరాణి కథతో జాబిల్లికోసం ఆకాశమల్లె అనే సరికొత్త సీరియల్ని కూడా అందిస్తోంది. బాలీ వుడ్ బ్యూటీ సన్నీ లియోన్ ముఖ్య అతిథిగా ప్రారంభం కానున్న తెలుగు మీడియం ఐ స్కూల్ అక్టోబర్ 8 నుంచి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, అదే విధంగా జాబిల్లి కోసం ఆకాశ మల్లె అక్టోబర్ 9 నుంచి సోమవారం నుం చి శనివారం వరకు ప్రతి రోజు మద్యాహ్నం 2 గంటలకు, మీ జీ తెలు గులో ప్రారంభం కానున్నది. తెలుగు మీడియం ఐ స్కూల్ షో ఒక వినూత్నమైన కాన్సెప్ట్ రాబోతోంది. ఇందులో ఎనిమిది మంది తెలుగు మెంటర్స్, తెలుగు భాషపై ఏ మాత్రం అవగాహన లేని ఎనిమిది మంది విదేశీ పోటీదా రులకు తెలుగుభాషను బోధించే కార్యక్రమం ఉంటుంది. ఎనర్జిటిక్ యాంకర్ రవి, పండు బాబాయ్, అబ్బాయిలుగా గ్రాండ్ ఎంట్రీ ఇవ్వడంతో ప్రారంభ మయ్యే లాంచ్ ఎపిసోడ్ బాలీవుడ్ బ్యూటీ సన్నీ లియోన్ సెన్సేషనల్ ఎంట్రీతో అందరినీ మంత్రి ముద్ధుల్ని చేస్తుంది. ఆసక్తికర కథాంశంతో అద్భుతమైన నటీ నటులతో రానున్న జాబిల్లి కోసం ఆకాశమల్లె సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. హార్యంక రాజవంశం యువ రాణి జగా పుట్టి







జాబిల్లి కోసం ఆకాశమల్లె సీరియల్ పోస్టర్లు

గూడెంలో పెరిగిన ఓ అమ్మాయి కథతో రూపొందుతున్న సీరి యల్ జాబిల్లి కోసం ఆకాశమల్లె, పుట్టుకతోనే తండ్రికి దూరమై తన గుర్తిం పును కోల్పో యిన యువరాణజ జాబిల్లిని నారాయణమ్మ చేరదీసి పెంచు తుం ది. తనను పెంచిన కుటుంబానికి కృతజ్ఞతగా ఉంటూనే తన పుట్టక గురించి తెలుసుకునే ప్రయత్నం చేస్తుంది. జాబిల్లికి తన గతం ఏంటో తెలుస్తుందా ..? తెలియా లంటే ఈ సోమవారం నుంచి ప్రసారమయ్యే జాబిల్లి కోసం ఆకాశమల్లె సీరియల్ తప్పకుండా చూడాల్సిందేనని సన్నీ లియోన్ తెలిపారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే

కదిరి టౌన్, అక్టోబర్ 5, ప్రభాతవార్త : కదిరి రూరల్ మండలంలోని కాళసముద్రం సచివాలయ పరిధిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రజలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాన్ని మన ముందుకు తీసుకువాచ్చరన్నారు. పేద ప్రజలకు అవసరమైన వైద్యాన్ని వారి ఇంటి వద్దే అందించాలన్న ఉద్దేశ్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అమరన్నాథ్‌రెడ్డి, జడ్పిటిసి రాధాబాయి, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే


వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

# ప్రజారోగ్యాల పరరక్షణ కోసం జగనన్న ఆరోగ్య సురక్ష

## - ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి

పామిడి, అక్టోబర్ 05 ప్రభాతవార్త
ప్రజారోగ్యాల పరరక్షణ కోసం జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి ముఖ్య మంత్రి జగన్మోన్‌రెడ్డి శ్రీకారం చుట్టారాని ఎంపీపీ భోగాతి మురళీ మోహ న్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిదిలోని అనుంపల్లి, ఖాధరపేట గ్రా మాల్లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసంద ర్భంగా ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి లక్ష్యం అన్నారు. ప్రజాభివృద్దే జగనన్న లక్ష్యం అన్నారు. ప్రతి ఇంటికి సంక్షే మ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతు ంద న్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్న జగన్మో హన్‌రెడ్డి అన్నివర్గాల ప్రజల ఆర్థికాభివృద్దికి చేయూతనను అందిస్తూ మార్గ దర్శకులుగా మారారని అందువల్ల రాబోవు ఎన్నికల్లో వైసీపీని గెలిపించి ఆయనను మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.


మాట్లాడుతున్న ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి

అనంతరం జరిగిన ఉచిత వైద్యశిబిరంలో వైద్యని పుణులు డాక్టర్ అనీల్ కుమార్, డాక్టర్ మనీషా, డాక్టర్ సుధాకర్, డాక్టర్ తస్లిమ్‌బేగం, డాక్టర్ కిర ణ్మయి బృందం 283 మందికి వైద్యసే వలను అందజేసి అందు లో 27 మందిని ఆరోగ్యశ్రీ రెఫర్ చేస్తూ వారికి అవసరమైన మం దులను అందజేశారు. ఈకా ర్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అప్పాజీరావు, జడ్పీటీసీ సభ్యు రాలు లావనూర్ శోభామ ధు సూదన్‌రెడ్డి, ఈఓఆర్ డి శశికళ, పిహెచ్‌సి సిబ్బంది, ఆరో గ్య, ఆశా కార్యకర్తలు, అంగన్ వాడి కార్యకర్తలు, గ్రామస్థులు తది తరులు పాల్గొన్నారు.

# మరో 20 ఏళ్లు జగనన్నే సిఎం

## - శిక్షణా తరగతుల్లో ఎమ్మెల్యే సిద్ధారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కదిరి టౌన్, అక్టోబర్ 5, ప్రభాతవార్త : పేదల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరో 20 ఏళ్ల ముఖ్యమంత్రిగా కొనసాగుతారని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. గురువారం కదిరి మున్సి పాలిటీలోని శాలిమర్ ఫంక్షన్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జేసిఎస్ ఇంచార్జ్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులతో ఎమ్మెల్యే శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అక్టోబర్ 11 నుంచి ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని ఏవిధంగా ముందుకు తీసుకువెళ్లాలో గృహసారధులకు సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటిని సందర్శించే అవకాశం వచ్చిందని ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని జగన్ అధికారంలోకి వచ్చినాక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఎలా చేపట్టారు ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ పరికి నజీమున్నిసాసాదిక్, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరటి బాధిత రైతుకు రూ.50 వేల ఆర్థిక చేయూత

యాడికి, అక్టోబర్ 5 ప్రభాతవార్త
వంండలంలోని లక్షుంపల్లి గ్రామానికి చెందిన బాధిత అరటి రైతు బోయ కరిడికొండ కుమార్‌కు గురువారం ఎమ్మె ల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. బుధవారం రైతుకు చెందిన 174 అరటిచెట్లను గుర్తుతెలి యని వ్యక్తులు నరికివేశారు. విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి గ్రామా నికి వెళ్లి నరికివేసిన చెట్లను పరిశీలించి బాధిత రైతును పరామర్శించి 50 వేల రూపాయలను అంద చేశారు. ఈ కార్యక్ర మంలో తూట్రా ళ్లపల్లి సర్పంచు సంజీ వరాయు డు, జయరామిరెడ్డి, జయ రంగా రెడ్డి, రామ మోహన్, అమీర్, తలారి నాగేష్, రషీదు, జిలాని, తదితరులు పాల్గొన్నారు.


నరికివేసిన అరటిచెట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి


బాధిత రైతుకు 50 వేల నగదు అందచేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

# చంద్రబాబునాయుడును బేషరతుగా విడుదల చేయాలి

## - టిడిపి దీక్షలకు జనసేనపార్టీ సంఘీభావం

పామిడి, అక్టోబర్ 05 ప్రభాతవార్త
మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమంగా అరెస్టు చేయటం దురా ర్మర్గం అని వెంటనే అయనను బేషరతుగా విడుదల చేయాలని జిల్లా సంయుక్త కార్యదర్శి అరికెరి జీవన్‌కుమార్, నియెకాజకవర్గ నాయకులు మున గల అనీల్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరశిస్తూ గుంతకల్లులో మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ ఆధ్వ ర్యంలో టిడిపి చేపట్టిన రిలేదీక్షలకు గురువారం జనసేనపార్టీ శ్రేణులు సంఘీ భావం తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కక్ష సాధింపు చర్యలో బాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం టిడిపి అధినేత చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేయించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మండిపడ్డారు. జగన్మోహన్‌రెడ్డి కక్షపూరిత రాజకీ యం పరాకాష్ఠకు చేరుకుందని చంద్రబాబు నా యుడు అరెస్టు ప్రజాస్వామ్యానికి మా యని మచ్చలాంటిదని అభి వర్ణించారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరంటూ ప్రజాసామ్య వ్యవస్థను మంట గలుపుతున్న జగన్మో హన్‌రెడ్డికి తగిణ గునపాఠం నేర్ప టానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని రాబోవు ఎన్నికల్లో పతనం తప్పదని హెచ్చరించారు. జనసేన పార్టీ నాయ కులు జి. కొట్టాల సూర్యనారాయణ, పి. కొండాపురం అల్లీ ఫీర, వడ్డే రామా ంజనేయులు, షేక్ జిలాన్‌బాషా, బోయ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.


టిడిపి రిలేదీక్షలకు సంఘీభావం తెలుపుతున్న జనసేనపార్టీ నాయకులు

# రూరల్ మండల కన్వీనర్‌గా ప్రమాణస్వీకారం చేసిన కదిరబ్బ గారి రాధమ్మ ధనుంజయ యాదవ్

అనంతపురం రూరల్, అక్టోబర్ 05 ప్రభాతవార్త:
అనంత రూరల్ మండలం వైకాపా కన్వీనర్‌గా అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీకి చెందిన మాజీ సర్పంచ్,మాజీ ఎంపిటీసి అయిన కదిరబ్బ గారి రాధమ్మ ధనుంజయ యాదవ్‌ను రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రతిపాధించడంతో ఆయన ప్రతిపాదన మేరకు పార్టీ అధిష్ఠానం అనంత రూరల్ మండల కన్వీనర్‌గా కదిరబ్బ గారి రాధమ్మ ధను ంజయ యాదవ్‌ను ఎంపిక చేయడంతో ఆమె చేత గురువారం జిల్లా అధ్య క్షులు పైలా నరసింహయ్య ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పైలా మాట్లాడుతూ అనంత రూరల్ మండల కన్వీనర్‌గా కదిరబ్బ గారి రాధ మ్మ ధనుంజయ యాదవ్‌ను ఎంపిక చేయడం జరిగిందని అనంత రూ రల్ మండలంలోని నాయకుల,కార్యకర్తల సమస్యలను పార్టీ దృష్టికి తీసు కవచ్చి వాటీ పరిష్కారానికి కృషి చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని తెలి పారు. ఈ సందర్భంగా కదిరబ్బ గారి రాధమ్మ ధనుంజయ యాదవ్ మాట్లా డుతూ నేను,నా భర్త కక్కలపల్లి కాలనీ సర్పంచులుగా, ఎంపిటి సిలుగా ప్రజలకు చేసిన సేవలు అదే విధ ంగా వైకాపాలో చురుకుగా చేసిన సేవలను గుర్తించి నా మీద నమ్మ కంతో అనంత రూరల్ మండల కన్వీ నర్‌గా నన్ను ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,పార్టీ అధిష్టానం ఎంపిక చేయడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అనంత రూరల్ మండలంలో నాయ కులు,కార్యకర్తల సమస్యలను ఎమ్మెల్యే,పార్టీ దృష్టికి తీసుకపోయి రూరల్‌లోని నాయకులను, కార్యకర్త లను,ప్రజలను కలుపుకుని పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. నా ఎంపికకు సహకరించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి, ఎంపి గోరంట్ల మాధవ్,జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యకు,అందరికి కృతజ్ఞతాలు తెలియజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.


ప్రమాణస్వీకారం చేస్తున్న కదిరబ్బ గారి రాధమ్మ ధనుంజయ యాదవ్

# రిలేదీక్షలను విరమింపజేసిన వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం,
అక్టోబర్ 05, ప్రభాతవార్త బ్యూరో:
గత 23 రోజు లుగా కొ నాసగుతున్న రిలే నిరాహార దీక్షలను మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి నిమ్మరం అందిం చి విరమింపజేశారు. మాజీ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు అరెస్ట్‌ను నిరశిస్తూ నగరం లోని రాంనగర్ అర్బన్ టిడిపి శ్రేణులు నిర్వహిస్తున్న ఈ రిలే దీక్షలు గురువారంతో 23 రోజులకు చేరుకున్నాయి. ఈ మేరకు గురువారం సాయం త్రం వైకుంఠం ప్రభాకర్ చౌదరి నిమ్మరసం అందించి ఈ దీక్షలను విరమిం పజేశారు.


నిమ్మరసం ఇచ్చిదీక్షలను విర మింప జేస్తున్న వైకుంఠం ప్రభాకర్


నిరాహార దీక్షల్లో పాల్గొన్న తెదేపా శ్రేణులతో వైకుంఠం ప్రభాకర్ చౌదరి

# చంద్రబాబు నాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా టిడిపి నాయకులు వినూత్న రీతిలో నిరసన


మోకాళ్లపై నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

అనంతపురం రూరల్, అక్టోబర్ 05 ప్రభాతవార్త:
తెలుగుదేశం పార్టీ అధినేత నా రా చంద్రబాబు నాయుడు అరె స్టుకు నిరసనగా అనంత రూరల్ మండల కన్వీనర్ జింకా సూర్యనా రాయణ ఆధ్వర్యంలో నాయకులు మోకా ళ్లపై నిలుచుని వినూత్న ంగా నిరసన తెలుపుతూ ప్రభు త్వానికి వ్యతిరేకంగా నినాదా లు చేస్తూ తమ ఆందోళను కొన సాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ వైకాపా ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయడం జరిగిందని చంద్రబాబు నాయుడు తన నిజా యితీ నిరూపించుకుని త్వరలో బయటికి వస్తారన్నారు. బాబు బయటికి వస్తే వరకు మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతాయన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్నీ ప్రాంతా ల్లో చంద్రబా బునాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా అన్నీ వర్గాల ప్రజలు రోడ్లపై వచ్చి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఫుడ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు


ఫుడ్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 5 ప్రభాతవార్త
బుక్కరాయసముద్రం మండల పరిదిలోని చెన్నంపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్య కమం గురువారం నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఫుడ్ ఎగ్జి మిషన్ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది.ఇందులో గ్రామీణ ప్రాం తల్లో పౌష్టికాహారం గురించి అవగాహన ఎంతో అవసరం.గ్రామాల్లో లబించే ఆహార పదార్థాలతోనే,చిరుధాన్యాలతో మొలకలు, గుగ్గి ళ్లు,లడ్డులు హల్వా రొట్టెలు మొదలగు ఆహార పదార్థాలు వండి ప్రదర్శించి గ్రామ ప్రజల్లో అరు ్దారులకు అందరికి విస్తృతంగా అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో ఎంపీపీ సునీత ప్రదర్శినలో పాల్గొన్నారు.వారితోపాటు మండల నాయ కులు,అదికారులు,ఐసిడిఎస్ సూపర్వైజర్ కుమారి హేమలత, అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మిదేవి, అంజనమ్మ, గీతామని,పుష్పలత, రామాంజి నమ్మ, రాధ,మహాలక్ష్మి తదితిరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

అనంతపురం, అక్టోబర్ 5 ప్రభాతవార్త బ్యూరో
రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి రోజారెడ్డిపై మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ నాయకులు బండారు సత్యనారాయణమూర్తి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని టవర్‌క్లాక్ వద్ద వున్న గాంధీ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నరేష్‌కు మార్‌రెడ్డితో పాటు గౌరవాధ్యక్షులు గట్టురెడ్డి భయపరెడ్డి మాట్లాడుతూ మహిళా జాతి తలదించేలా మాజీమంత్రి సత్యనారాయణ వ్యాఖ్యలు వున్నాయన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని ఇలాంటి వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బేషరతుగా మంత్రి రోజారెడ్డికి క్షమాపణలు చెప్పాలని లేనిపక్షంలో పెద్దఎత్తున రెడ్డి సంఘం ఆధ్వర ్యంలో ఆం దోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించా రు. అనంతరం నాల్గవ పట్టణ పోలీ సు స్టేషన్‌లో బండారు సత్యనారా యణపై కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి వి భా గం అధ్యక్షులు నితిన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు రేనాటి నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామ కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు చవ్వా హనుమంతరెడ్డి, నీలం శ్రీనాథ్‌రెడ్డి, వజ్రకరూరు మల్లికార్జునరెడ్డి, రమేష్‌రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నాగార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలు పుతున్న రెడ్డి సంఘం నాయకులు

# ప్రజలకు మెరుగైయిన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం..ప్రజాప్రతినిదులు

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 5 ప్రభాతవార్త
ప్రజలకు మెరుగైయిన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మండల ప్రజాప్రతినిదులైన ఎపీపీ సునీత,జడ్పిటీసీ నీలం భాస్కర్, అన్నారు. గురువారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని చెన్నంపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పేదలందరికి మెరుగైయిన వైద్యం అందించడం జరుగుతుందన్నారు.దీర్ఘకాలిక జబ్బులకు ప్రత్యేక వైద్యులచే చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 403 మంది ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.136 మం దికి వివిద అనారోగ్య సమస్యలకు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో 82 మందిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్‌చేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు గువ్వల పెద్దవెంక టరెడ్డి జెసిఎస్ మండల కన్వీనర్ పసులూరు బయపరెడ్డి, మం డల కన్వీనర్ నరేష్, ఎంపిడిఒ తేజోత్స్న,మండల ప్రత్యేక అదికారి శ్రీదేవి, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ రఘు, జనరల్ సర్జన్ శరత్‌రెడ్డి, కొర్రపాడు వైద్యాదికారి శ్రీహర్ష,వినోద్, వైద్యసిబ్బంది, సచివాల యం, అంగన్వాడి సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.


వైద్య పరిక్షలు చేయించుకుంటున్న వెంకటరెడ్డి

# ఈ నెల 6,7న అనంతపురం జిల్లా శాఖకు ఎన్నికలు

అనంతపురం, అక్టోబర్ 5 ప్రభాతవార్త బ్యూరో
ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఏపియుడబ్ల్యుజె) అనంతపురం జిల్లా శాఖ నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం ఈ నెల 6,7 తేదీల్లో జరుగుతుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అధికారిగా జిల్లా హడహాక్ కమిటీ నిర్ణయం మేరకు జయరామ్ వ్యవహరిస్తారు. రాష్ట్ర కమిటీ నుండి పరిశీలకులుగా కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఈఎన్ రాజు, ఐజెయు జాతీయ సమితి సభ్యులు నాగరాజులను నియమించడం జరిగిందన్నారు. అనంతపురంలోని రుద్రంపేట బైపాస్ వద్ద గల వాల్మీకి కళ్యాణమండపంలో 6తేదీ ఉదయం 10 నుండి 12 గంటల వరకు జిల్లా కమిటీలో వివిధ పదవులకు నామినేషన్ల స్వీకరణ, 12 నుండి 1 గంట వరకు నామినేషన్ల పరిశీలన, 1.30 నుండి 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ వుంటుందన్నారు. శనివారం ఉదయం 9.30 నుండి 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందన్నారు. కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత విజేతలను ప్రకటించడం జరుగుతుందన్నారు. కావునా యూనియన్ ఓటర్ లిస్టులో ఓటు హక్కు వున్న ప్రతి సభ్యుడు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

## వైసిపి మండల ఇన్‌చార్జ్‌గా బొంబాయి రమేష్‌నాయుడు



ప్రమాణస్వీకారం చేస్తున్న బొంబాయి రమేష్‌నాయుడు

**యాడికి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

యాడికి మండల వైసిపి కన్వీనర్‌గా, ఇన్‌చార్జ్‌గా బొంబాయి రమేష్‌నాయుడు గురువారం అనంతపురంలోని వెసిపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య అధ్యక్షతన ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం బొంబాయి రమేష్‌నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనపై వుంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా వుంటూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని, వైసిపి మండల ఇన్‌చార్జ్‌గా తనకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యకు బొంబాయి రమేష్‌నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**యాడికి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కమలపాడురోడ్డు, రాఘవేంద్రకాలనీలో వున్న అగాపే వృదా ్ధశ్రమంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోతురాయి ఆరోగ్యమ్మ మొదటి వర్ధంతిని పురస్కరించుకుని ఆమె కుమారులు అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ బాలప్ప, శేఖర్, బాబు, రాజయ్య, కుమార్తెలు శాంతమ్మ, కమలమ్మ, కుటుంబసభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు బత్తుల ప్రసాద్, వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## భవ్యశ్రీని హత్య చేసిన వారికి ఉరి శిక్ష విధించాలి



నిరసన తెలుపుతున్న వడ్డెర సంఘం నాయకులు

**పుట్లూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

చిత్తూరు జిల్లా వేణుగోపాల్‌పురం గ్రామంలోని వడ్డెర కులానికి చెందిన భవ్యశ్రీని హత్య చేసిన వారికి ఉరి శిక్ష విధించాలని వడ్డెర సంఘం, వాల్మీకి సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్, ఎస్ఐకి వినతిపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవ్యశ్రీ కుటుంబానికి ప్రభుత్వం తక్షణం 25 లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా సెక్రటరీ నారాయణ, వాల్మీకి సంఘం జిల్లా నాయకులు బ్రహ్మయ్య, రామాంజినేయులు, రైతు సంఘం నాయకులు సత్తార్, గోపాల్, రైతు సంఘం శింగనమల నియోజకవర్గం సహాయ కార్యదర్శి గోపాల్‌కృష్ణ, నాయకులు కుళ్లాయప్ప, వడ్డెర సంఘం నాయకులు శ్రీరాములు, రాజు, వెంకటశేఖర్, మల్లికార్జున, సురేష్, రాజకుమార్, చిన్నకృష్ణుడు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాల్లో రసాయనిక ఎరువులు అందుబాటులో ఉంచాలి



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**పుట్లూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

రైతు భరోసా కేంద్రాల్లో రసాయనిక ఎరువులను అందుబాటులో వుంచాలని బిజెపి మండల అధ్యక్షులు కుందూ శ్రీనివాసలరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెల్లుట్ల గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రబీ సీజన్‌లో చాలా మంది రైతులు నల్లరేగడి భూముల్లో పప్పుశనగ సాగుచేస్తారన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులు రిజిస్టర్ చేసుకున్న విత్తనాన్ని బట్టి రాష్ట్ర ప్రభుత్వం విత్తన కాంటిటి కింద విడుదల చేసిన తరువాత కేంద్రాల్లో విత్తనాలు సరఫరా అవుతున్నాయని కానీ రైతుకు అవసరమైన విత్తనాల క్వాంటిటిని రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు. అదేవిధంగా రైతు భరోసా కేంద్రాల్లో రసాయనిక ఎరువులు క్రిమిసంహారక మందులు రైతులకు అందుబాటులో వుంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి, నరసింహారెడ్డి, వెంకటయ్య, సుబ్బయ్య, ఎస్‌సి మోర్చ మండల అధ్యక్షులు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి రామాంజులరెడ్డి, బిజెపి నాయకులు రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయినాథునికి పంచామృతాభిషేకాలు

**యల్లనూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూతనంగా నిర్మించిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురువారం విశేషపూజలు నిర్వహించారు. ఉదయం బాబాకు పంచామృతా భిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా మధ్యాహ్నా హారతి, కాకడాహారతి తదితర పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు.



శ్రీషిరిడిసాయిబాబాకు పూజలు చేసిన దృశ్యం

అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# తిరుమలకు చేరుకున్న తెదేపా నాయకలు పాదయాత్ర

### - జగన్‌కు మంచి బుద్ధి ప్రసాదించు స్వామి

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

బాబు అక్రమ అరెస్టను నిరసిస్తూకు జగన్‌కు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు చేపట్టిన పాదయాత్ర గురువారం తిరమలకు చేరుకున్నారు.

పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓడిసి, అమడగూరు మండలాలకు చెందిన టిడిపి నాయకులు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజులు నాయుడు, ఎంపీటిసి శ్రీనివాసులు, ఐటిడిపి ఆంజనేయులు, అంగజాల శ్రీనివాసులు, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వగ్గనగారి రమేష్, వెంకట్రామిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్రమోహన్, ఆర్ఎంపి శ్రీనివాసులు, సాయి కుమార్‌లు గత నెల 30వ తేదీన ఓడీచెరువు మండలం మహమ్మదాబాద్ క్రాస్ వద్ద మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పాదయాత్రను ప్రారంభించారు. 6 రోజులు పాటు పాదయాత్ర సాగింది. వీరికి సంఘీబావం తెలియచేస్తూ దారి పొడువునా తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాదయాత్రలో పాలుపంచుకున్నారు. అలిపిరికి చేరుకుని అక్కడ పూజలు నిర్వహించి 101 కొబ్బరి కాయులు కొట్టి అలిపిర మెట్లు మార్గం గుండా నడకసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి జగన్ పైశాచిక అనందం



అలిపిరి వద్ద కొబ్బరి కాయలు కొడుతున్న టిడిపి నాయకులు

పొందుతున్నాడన్నారు. చంద్రబాబు నిర్ధోషిత్యాన్ని నిరూపించుకుని జైలునుంచి బయటకు వస్తారన్నారు. అలాగే జగన్‌కు మంచి బుద్ధి ప్రసాదించాలని ఆ వేంకటేశ్వరస్వామిని మొక్కుకుంటామని వారు తెలియచేశారు.

## అనంతసురం పట్టణ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

అనంతపురం క్లాక్‌టవర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త: విద్యార్థి ఉద్యమ వేగుచుక్క ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ ఐటిఐ కళాశాల నూతన కమిటీని గురు వారం ఎన్నుకోవడం జరిగింది. ఈ కళాశాల నూతన ఎస్ఎఫ్ఐ కార్యదర్శిగా అఖిల్ అధ్యక్షునిగా నవీన్, గర్ల్స్ కమిటీ కన్వీనర్‌గా రేణుక భాయి అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అన ంతపురం నగర నాయకులు శివ, జిల్లా ఉపాధ్యక్షులు తరిమెల గిరి, సి ద్ధు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను తీవ్ర నిర్లక్ష్యనికి గురిచేస్తోందన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం ఐటిఐ కళాశా లకు సంబంధించి టెక్నికల్ విద్యను విద్యార్థులకు దూరం చేసే వి ధంగా అధ్యాపక నియమకాలు చేపట్టలేదు అన్నారు. ప్రభుత్వం ఐటిఐఇ కళా శాలలో ల్యాబుల కొరత ఉక్కువుగా ఉందని, ఎప్పుడో పాతకాలం నాటి పని ముట్లతో అరాకొరగా ల్యాబ్‌లు పనిచేస్తున్నాయని మడ్డిపడ్డారు. ప్రస్తుతం టెక్నాలజీకి సంబంధించి దేశం ప్రపంచం ముందుకు వెళ్తుంటే తాతల కాలం నాటి మిషన్లును వాటి పనితీరును భోధిస్తున్నారని అన్నారు. జిల్లాలో ఉన్నటు వంటి టెక్నికల్ విద్యార్థులకు పరిశ్రమలలో అవకాశం కల్పించకుండా కీయా లాంటి పరిశ్రమలకు అనుబంధ పరిశ్రమలలో ఇతర రాష్ట్రల నుంచి ఉద్యో గులను దిగుమతి చేసుకుంటున్నారని అలా కాకుండా ఐటిఐ డిప్లమో చదివిన



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం



నూతన కమిటీని ఎన్నుకున్న దృశ్యం

ప్రతి విద్యార్థికి ఉపాధి కల్పించాలని ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని అవేధన వ్యక్తం చేశారు. ఈ టెక్నికల్ విద్యాకు సంబంధించి విద్యార్థులు ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపో తున్నా రన్నారు. చదువుకున్న ప్రతి విద్యార్థికి ఉపాధి కల్పించేత వకరు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నిరం తరాయంగా పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తుందని అందుకు జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ కమిటీలను ప్రతి కళాశాలలో ఏర్పాటు చేస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రవీణ్, సాంబ, శ్రీధర్, మహమ్మద్, నగేష్, రవి, భాస్కర్, భాను ప్రకాష్, స్వాతి, సుస్మిత, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## 7న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సంతోష్‌లాడ్ రాక....పలు కార్యక్రమాలకు శ్రీకారం



రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సంతోష్‌లాడ్

**బళ్లారి, అక్టోబర్05, ప్రభాతవార్త**

రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సంతోష్ఎస్. లాడ్ ఈనెల 7వ తేదీన బళ్లారి జిల్లా పర్యటనకు రానున్నారు. ఈరోజు నగరంలో వివిధ చోట్ల జరిగే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారు. 7న ఉదయం 9;30 గంటల నుంచి 10;30 గంటల వరకు నగరంలోని పీడబ్ల్యూడీ శాఖ అతిథిగృహంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గ ఎమ్మెల్యేలు, జిల్లా ఎస్పీ, జెడ్పీ సీఈఓ తదితర ఉన్నతాధికారులతో సభ జరుపుతారు. అనంతరం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1;30 గంటల వరకు జిల్లా పంచాయతీ నజీర్ సభా భవనంలో కార్మికశాఖకు సంబంధించి అనేక అంశాలపై ప్రగతి పరిశీలన సభలో పాల్గొంటారు. అనంతరం అక్కడే మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు యాజమాన్య సంఘాలతో, పాలకవర్గం అధికారులతో కలిసి జరిగే సభలో పాల్గొంటారు. సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు కార్మిక సంఘసంస్థల సభలో పాల్గొని కార్మికులను ఉద్దే శించి ప్రసంగిస్తారు. సంతోష్ లాడ్ బళ్లారి జిల్లా సండూరుకు చెం దిన వారు కాగా, కార్మికశాఖ మంత్రి అయ్యాక తొలిసారిగా బళ్లారి జిల్లాకు రాను న్నారు. జిల్లాలో సంతోష్ లాడ్‌కు తనదైన వర్గం నాయ కులు, అపార సంఖ్యలో అభి మానులు, కార్యక ర్తలు ఉండడం విశేషం. సంతోష్ లాడ్‌కు ఘనస్వా గతం పలికేందుకు వారంతా తగిన ఏర్పాట్లు సిద్ధం చేస్తుండడం కనిపించింది.

## జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

### -సర్పంచులు రామాంజులరెడ్డి, విజయలక్ష్మిలు




కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం

**యల్లనూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

ప్రజారోగ్యం దృష్ట్యా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన ్న ఆరోగ్య సురక్ష సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచులు రా వ ూ ం జు ల రె డ్డి , విజయలక్ష్మిలు పేర్కొన్నారు. గురువారం మండలంలోని పెద్దమల్లేపల్లి గ్రామంలోని సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తిరుమలాపురం సర్పంచు రామాంజులరెడ్డి, పెద్దమల్లేపల్లి సర్పంచు విజయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యం రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. గ్రామీణస్థాయి నుండి మెరుగైన వైద్య సదుపాయాలు అందించే దిశగా విలేజ్ క్లీనిక్‌లు ఏర్పాటు చేశారన్నారు. అనంతరం మూడు గ్రామాలకు చెందిన ప్రజలు వైద్యుల సమక్షంలో 256 ఉచితంగా వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వీర్రాజు, ఇఓఆర్‌డి విజయశేఖర్‌నాయుడు, డాక్టర్లు లోకేష్‌కుమార్, శివసాయి, సాయినాగాశ్రీ, పంచాయతీ కార్యదర్శులు ఉమాదేవి, సురేష్, నాయకులు మునిస్వామినాయుడు, తదితరులు పాల్గొన్నారు.



వైద్యపరీక్షలు చేయించుకుంటున్న సర్పంచు రామాంజులరెడ్డి

## ప్రగతిపథం ఆధ్వర్యంలో మేరీ మట్టి మేరీ దేశ్ కార్యక్రమం







మేరీ మట్టి మేరీ దేశ్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రగతి పథం యూత్ సభ్యులు

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

ప్రధాన మంత్రి ఆదేశాల మేరకు మేరీ మట్టి మేరీ దేశ్ కార్యక్రమాన్ని ప్రగతి పథం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నాడు ప్రసన్నాయపల్లి గ్రామంలో నిర్వహించారు. అసోసియేషన్ కార్యదర్శి పవన్ తన మిత్ర బృందంతో కలిసి గ్రామంలోని ఇంటింటికీ తిరిగి ఒక కుండలో బియ్యం మరొక కుండలో మట్టి సేకరించారు. ఈ కార్యక్రమాన్ని గురించి యువతలో అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు తుకారం, గణేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో అభివృద్ధి లేక గ్రామాలు చీకట్లో మగ్గుతున్నాయి

### - ఆలం నరసానాయుడు



మాట్లాడుతున్న ఆలం నరసానాయుడు

**నార్పల రూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుకు తోడుగా 23వ రోజు నియంత పాలనపై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహారదీక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యద ర్శి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు అధ్యక్షతన రిలేని రాహారదీక్ష గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆలం వెంకటనరసానాయుడు, సీనియర్ నాయకులు కేశన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలం నరసానాయుడు నారా చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసులు పెట్టారని, సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కక్ష సాధింపుతోనే చంద్ర బాబు నాయుడును జైలుకు పంపా రన్నారు. వైసిపి పాలనలో అభివృద్ధి లేక గ్రామా లు చీకటిలో మగ్గుతున్నాయన్నారు. ఆర్భాటమే తప్ప అభివృద్ధి లేద న్నారు. ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా, భూ దందాలు, మహిళ లపై అత్యాచారాలు ఎక్కువయ్యా యన్నారు. టిడిపి నాయకులపై ఎన్ని కేసులు పెట్టినా అదరం బెదరమన్నారు. చంద్రబా బు నాయుడు కోసం ఏమిటికైనా సిద్ధమన్నారు. చంద్రబాబునా యుడు జైలు నుండి విడుదల అయ్యే వరకు రిలేనిరాహారదీ క్షలు ఆపే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ ఎర్రినా గప్ప, పిట్టు రంగారెడ్డి, పిఎల్ లక్ష్మి నారాయణ, తలారి కుళ్లాయప్ప, పప్పూరు సత్తి, బండ్లపల్లి సర్పంచు వెంకట నారాయణమ్మ, బోరు నాగార్జున, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్ల నివాస స్థలం ప్రమాణ పత్రం నిబంధన సరికాదు

### - జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఎన్.ప్రతాపరెడ్డి

**బళ్లారి, అక్టోబర్05, ప్రభాతవార్త**



ఈశాన్య పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదుకు నివాస స్థల ప్రమాణపత్రం జతచేయాలన్న నిబంధన విధించడం సరికాదని కలబుర్గి ప్రాంతీయ కమిషనర్‌కు ఈ మేరకు లేఖ రాసి విజ్ఞప్తి చేసినట్లు బుడా మాజీ అధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ ప్రముఖ నాయకుడు ఎన్.ప్రతాపరెడ్డి తెలిపారు. ఈ మేరకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన పట్టభద్రులైన ఓటర్లు తమ పేర్లను నమోదు చేసుకునేందుకు ప్రాంతీయ కమిషనర్ జారీ చేసిన పత్రికా ప్రకటనలోని 2వ నిబంధనగా ఓటర్ల జాబితా, ఆధార్‌కార్డు, ఎన్నికల ఐడీ కార్డు, తాము నివసిస్తున్న చిరునామాకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని తెలిపారని, అయితే ఓటర్లు నివాస స్థలం అవసరమనే విషయమై ఫారం-18లో ఎటువంటి కాలమ్ లేదని ప్రతాపరెడ్డి తెలిపారు. అయితే ప్రకటనలో మా త్రం ఈ విషయం ఉల్లేకించడంతో దరఖాస్తు చేసుకునేవారు గంద రగోళానికి గురవు తు న్నారని, కొన్ని తాలూకాల్లో ఓటర్లు నమో దు అర్జీలు ఇచ్చేం దుకు వెళ్లిన సందర్భ ంలో తహసీల్దార్ నివాస స్థలానికి సంబంధించి ధ్రువీకరణ పత్రంలేదని, అర్జీలను స్వీకరించకుండా వాపసు పంపుతున్నారని చెప్పారు. దరఖాస్తుదారులు నివసిస్తున్న దాఖలాల అంశాన్ని జారీచేసిన ప్రకటనను తొలగించాలని ప్రతాపరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## పేదలకు కొండంత అండ జగనన్న ఆరోగ్య సురక్ష

### - ఎంపీపీ తుమ్మల పర్వీన్‌భాను



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ కమల్

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు రూపకల్పన చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కొండంత అండ అని ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను పేర్కొన్నారు. మండల పరిధిలోని గౌనిపల్లి జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠ శాలలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్యసేవలు పొందలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు వారి సొంత గ్రామాల్లోనే వారి ఇంటి వద్దకే వెళ్లి వైద్య సేవలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిస్తోందన్నారు. ఇందులో 7 రకాలు వైద్య పరీక్షలు నిర్వహించి రోగనిర్ధారన చేయడం జరగుతందని అనారోగా ్యనికి గురైన వ్యక్తి ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందిస్తోందని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం వైద్య సేవలను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాకం వెంకటరమణప్ప, ఎంపిడీఓ వరలక్ష్మి, తహశీల్దార్ రామనాథరెడ్డి, డిసిహెచ్ఓ తిప్పేంద్రనాయక్, వైద్యాధికారులు డాక్టర్ భానుప్రకాష్, కమల్‌రోహిత్, స్పెషల్ ఆఫీసర్ రమేష్, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి తుమ్మల షామీర్‌బాష, ఆర్ఐ నాగేంద్రతో పాటు ఆశ, అంగన్‌వాడీలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## శోభాయమానంగా శౌర్య జాగరణ యాత్ర

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**



యాత్రలో పాల్గొన్న భక్తులు, ప్రజలు

మండల కేంద్రంలో ధర్మ జాగరణ భక్త మండలి నేతృత్వంలో శ్రీ సీతారామలక్ష్మణ సమేత ఆంజేయస్వామి శౌర్య జాగరణ యాత్ర శోభాయమానంగా నిర్వ హించారు. విశ్వ హిందూ పరిషత్, భజ రంగ్‌ధళ్ సంయుక్త సంయుక్త ఆధ్వర్యంలో శౌర్య జాగరణ యాత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రానికి రథయాత్ర చేరుకుంది. మండల ధర్మ జాగరణ భక్తమండలి కార్యనిర్వాహకులు పిట్టా ప్రభాకర్‌రెడ్డి, నాగేశ్వర శెట్టి, సొదీ నాగరాజు, ఆర్ట్ శీనా, మండల బిజెపి నాయకులు రామచంద్ర, హరిక్రిష్ణలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విహెచ్‌పి, భజరంగ్‌ధళ్ నిర్వాహకులు మాట్లాడుతూ విశ్వ హిందూ పరిషత్ 60వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ సీతారామ లక్ష్మణ సేమేత ఆంజనేయ స్వామి వారి శౌర్యజాగరణ యాత్ర ప్రారంభించిదన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని మండలాల్లో రథయాత్ర నిర్వహించి ఈనెల 13న పెనుకొండలో శోభాయాత్ర వైభవోపేతంగా నిర్వహిస్తారన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు శౌర్య జాగరణ యాత్ర మండలానికి చేరుకోగానే భజన కళాకారులు కుళ్లాయమ్మ, అనసూయమ్మ, భాగ్యమ్మ, నాగప్ప, చౌడమ్మ, లక్ష్మిదేవి, యర్రమ్మ, సాలెమ్మ, నీలకంఠారెడ్డి, గణేష్; యశ్వంత్, తదితరులు పూజులు నిర్వహించి ఓడీసి ప్రధాన వీధుల గుండా రథయాత్ర కొనసాగింది, భక్తులు, ప్రజులు స్వామి వారికి కాయ కర్పూరం సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు. మండల కేంద్రానికి చెందిన యువకుడు సొదీ నాగరాజు ప్రసాద వినియోగం చేపట్టారు.

## వేతనాలు చెల్లించాలని రహదారిపై రాస్తారోకో



రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

గత 15 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సిఐటియు ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛ కార్మి కులు ఎంపిడీఓ కార్యాలయం ముందు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కుళ్లాయప్ప, శ్రీరాములు మాట్లా డుతూ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడంలో అధికారులు చర్యలు తీసుకో వడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. గతంలో అనేక సార్లు విన్నవించినా అదిగో ఇదిగో అంటూ కాలం వెల్లదీస్తున్నారే కాని జీతాలు ఇవ్వడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. విషయం తెలుసుకున్న ఎఎస్సై రమణారెడ్డి ఆందోళకారుల వద్దకు చేరుకుని నచ్చేచెప్పేందుకు యత్నించారు. పట్టుసడలి కార్మికులు రహదారిపై నినాదాలు చేస్తూ జీతాలు ఇచ్చేంత వరకూ అందోళ విరమించే ప్రసక్తేలేదని రోడ్డుపై భీష్మించుకు కూర్చున్నారు. విషయం తెలుసుకున్న ఎంపిడిఓ వరలక్ష్మి కార్మికుల వద్దకు వచ్చి వేతనాలు చెల్లిచేందుకు తక్షణం చర్యలు తీసుకుంటానని అదే విధంగా గుర్తింపుకార్డులు, యూనిఫామ్‌లు ఇస్తామని హామీ ఇవ్వడంతో వారు అందోళనను విరమించారు. ఈ కార్యక్రమం లో కార్మికుల సంఘం నాయకులు బాబు, రమేష్, అంజినప్ప, రామప్ప, రమణప్ప, నిర్మల, భాగ్యమ్మ, సాలెమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలి



కార్యదర్శికి వినతిపత్రం అందచేస్తున్న గ్రామస్తులు

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

మా గ్రామానికి వెళ్లే రహదారి చెరువుకట్టపై చికెన్ షాపుల వారు చికెన్ వ్యర్థాలు వేస్తున్నారని ఈ కారణంగా దుర్వాసన వెదజల్లుతోందని బాబాసాహెబ్ పల్లి గ్రామస్తులు గురువారం పంచాయితీ కార్యదర్శి రామలింగారెడ్డి, ఎఎస్సై రమణారెడ్డికి ఫిర్యాదు చేశారు. నిత్యం మా గ్రామం నుంచి రావాలన్నా, వెళ్లాలన్నా చెరువుకట్టు మీదుగా వెళ్లిల్సా ఉందన్నారు. చెరువుకట్ట వద్దకు రాగానే ముక్కుపుటాలు అదిరిపోయేలా విపరీమైన కంపు కొడుతోందన్నారు. చికెన్ వ్యర్థాలు ఆ దారిలో వేయకుండా తగిన చర్యలు తీసుకోవాలిని గ్రామస్తులు శ్రీనివాసులు, రామచంద్ర, వెంకటరమణ, బాబాఫకృద్దీన్; రెడ్డిశేఖర్, జనార్ధన్, గౌరమ్మ, అంజినమ్మ, రమేష్, హరిప్రసాద్ ఈ సందర్భంగా వారు విన్నవించారు. అలాగే చెరువు మరువలో పందులను కోసి రహదారికి సమీపంలో కాల్చుతుండడంతో అసౌకర్యంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారు స్పందించి చికెన్ దుకాణ దారులకు నోటీసులు అందచేసి వ్యర్థాలను మరోచోట వేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

